# నకిరేకల్  మండల సమాఖ్య

నల్లగొండ జిల్లా నకిరేకల్ మండల సమాఖ్య పరిదిలో 14 గ్రామపంచాయితీలు 22 అవాసాలు ఉన్నవి. మొత్తం మహిళా సంఘాలు పేద నిరుపేద మహిళలతో 1340 స్వయం సహాయక సంఘాలు 49 సంఘభందాలు ఏర్పాటు చేయడం జరిగింది. 2017-2018 ఆర్ధిక సంవత్సరాకి గాను స్త్రినిధి ఋణాల క్రింద నకిరేకల్ మండలానికి 132.89/- (కోటి ముప్పై రెండు లక్షల ఎనభై తొమ్మిది వేలు) ఋణాల లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగింది. లక్ష్య సాధనలో ఇంకా ముందంజలో ఉంటు లక్ష్యాన్ని అధిగమించి రాష్ట్రంలో మెదటి స్తానంలో ఉంచడం జరిగింది. 753 పేద నిరుపేద సంఘాలకు స్త్రినిధి ఋణాలు 620.87/- ( ఆరు కోట్ల ఇరవై లక్షల ఎనభై ఏడు వేలు ) (467.20%) అందించి పేదలు ఆర్ధిక స్థితి నుండి బయట పడడానికి వివిధ రంగాలలో సంఘాలకు జివనోపాదులు ఏర్పాటు చేయించి ఆదాయ అభివృద్ధి కార్యక్రమాల వైపు మళ్ళించి కుటుంబాలను బలోపేతం చేయడానికి తోడ్పడినము రికవరీ లో కూడ 100% సాదించడం జరిగింది. సమృద్ధి డిపాజిట్లు కూడ 90% చేయడం జరిగింది .



బ్యాంకు ఋణాలు : నకిరేకల్ మండల మహిళా సంఘాలకు ఆర్ధికంగా బలోపేతం చేయడంలో బ్యాంకు ఋణాల పాత్ర ప్రత్యేకమైనది . ఇందులో 407 సంఘాలకు 15.68 ( పదిహేను కోట్ల అరవై ఎనిమిది) లక్షలు ఇప్పించి పేదలకు ఆర్ధిక చేయుత ఇవ్వడం జరిగింది. రికవరీ లో కూడ 100% కట్టించడం జరిగింది.

ఈ విధంగా తీసుకున్న రుణాలతో సక్సెస్ సాదించిన ఒక కుటుంబం ఒక ఉదాహరణకు.......

..... నకరేకల్ SLBC Vo లో మహమ్మద్ రసులుల్ల సంఘం లో షేక్ సైదాబి ఎనిమిది సంవత్సరాలుగా సభ్యురాలిగా ఉంది. సైదాబి తో పాటు ఆమె భర్త అఫ్జల్ ఓ చికెన్ షాపులో చికెన్ కొట్టె పని చేసేవాడు. సైదాబి ఇంటిదగ్గర కోళ్ళు పెంచుతు ఉండేది. గ్రామా సంఘం సభ్యల ప్రోత్సాహం తో ఈ దంపతులు సొంత చికెన్ సెంటర్ ఏర్పాటు చేసుకున్నారు. దీనికి స్త్రినిధి నుండి 50000/- మైక్రో లోన్ ఇప్పించిది. ఈ డబ్బు తో నాటు కోడి పిల్లలు తెచ్చారు. తక్కువ ఖర్చు తో ఒక షెడ్ ఏర్పాటు చేసుకున్నారు. పెరిగిన కొల్ల తో తమ షాపులోనే చికెన్ వ్యాపారం చేయడం ప్రారంబించారు.ఈ షాపు ద్వారా వీరికి నెలకు వెకలు పైగా ఆదాయం లబిస్తోంది. పెరిగిన ఆదాయం తో మా కుటుంబం ఇప్పుడు చాల సంతోషంగా ఉంది . రుణం పుణ్యమా అని నేను, నా భర్త కూలి పని చేయకుండ సొంతంగా చికెన్ షాప్ నడుపుకుంటున్నాము.